సాగుకు సహకారం

- రైతన్నకు అండగా నిలుస్తున్న ప్రాథమిక సహకార సంఘాలు
- అందుబాటులో ఎరువులు, విత్తనాలు
- అర్హత కలిగిన అన్నదాతలకు రుణాలు
- నిర్ణీత ధరకే ఎరువులు, విత్తనాల అందజేత

మెదక్ రూరల్, జూన్ 17: వర్షాలు కురుస్తుండంతో ఎరువులు, విత్తనాలను తీసుకెళ్లేందుకు రైతులు బారులుదీరుతున్నారు. సొసైటీలు అన్నదాతలకు అండగా నిలుస్తున్నాయి. మొన్నటి దాకా మద్దతు ధరతో ధ్యానం కొనుగోలు చేశాయి. ప్రస్తుతం విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి సాగుకు తోడ్పాటునందిస్తున్నాయి. మెదక్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుంచి మండలాల రైతులు ఎరువులు, విత్తనాలు తీసుకెళ్తున్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.38 వేల రుణం ఇస్తున్నారు. యూరియా, పాస్ఫేట్, జింక్, పొటాషియం, సూపర్ సల్ఫేట్, తదితర రకాల ఎరువులు అందుబాటులో ఉంచారు. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లను ఈ సంఘాల ద్వారా ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసున్నది. ప్రైవేటు మార్కెట్‌కు భిన్నంగా నిర్ణీత ధరకే విక్రయిస్తుండడంతో రైతులు కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు.

వానకాలం పంటలకు సిద్ధంగా ఉంచిన ఎరువులు

సొసైటీ నుంచి ఎరువులు, విత్తనాలు తీసుకెళ్తున్న రైతులు

అన్నదాతల సంక్షేమమే లక్ష్యం

రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు నిర్ణయించాం. ప్రత్యేక చొరవతో ప్రైవేట్ బ్యాంకులకు దీటుగా రుణాలు అందస్తున్నాం. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాం. అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

– హనుమంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, మెదక్

అందుబాటులో ఎరువులు, విత్తనాలు

వ్యవసాయ సహకార సంఘాల్లో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. కొనుగోలు చేస్తున్న రైతులు రసీదులు తీసుకునేలా చైతన్య పరుస్తున్నాం. సూచనల మేరకు ఎరువులు వాడాలి. సేంద్రియ ఎరువులు, పంట మార్పిడి, నియంత్రిత సాగుపై అవగాహన కల్పించాం. - విజయ నిర్మల, ఏడీ, మెదక్

స్కార్పియోలో మంటలు

పూర్తిగా దగ్ధమైన స్కార్పియో కారు

రామాయంపేట, జూన్ 17: అకస్మాత్తుగా మంటలు చెలరేగి స్కార్పియో కారు పూర్తిగా దగ్ధమైన ఘటన రామాయంపేట మండలం అక్కన్నపేట శివారులో ఆదివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బొక్కల డాక్టర్ రామకిష్టయ్యకు చెందిన కారు రాత్రి 11 గంటల ప్రాంతంలో ఆయన కుటుంబీకులను ఝాన్సీలింగాపూర్‌లోని ఇంటివద్ద విడిచిపెట్టి రామాయంపేటకు వస్తున్నది. మార్గమధ్యలోని అక్కన్నపేట శివారులోకి రాగానే కారులో మంటలు చెలరేగడంతో డ్రైవర్ శివకుమార్ చాకచక్యంగా కిందకుదూకాడు. మంటలు అంటుకున్న కారు పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్‌కు ప్రాణాపాయం తప్పింది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నర్సాపూర్, జూన్ 17: నేడు నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. నర్సాపూర్ సబ్‌స్టేషన్ 33/11 కేవీ వద్ద మరమ్మతుల కారణంగా అంతరాయం ఏర్పడనుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

టమోత

- కిలో రూ.80 నుంచి 100 పలుకుతున్న టమాట ధర
- రేట్లు పెరగడంతో బెంబేలెత్తుతున్న వినియోగదారులు
- దళారుల బెడదతో రైతులకు అందని పెరిగిన ధరలు

రామాయంపేట, జూన్ 17: మార్కెట్‌లో టమాట ధరలు భగ్గుమంటున్నాయి. సంతలో టమాటాలు రూ.80 నుంచి 100 వరకు విక్రయిస్తున్నారు. వీటి కోసం వెళ్లే వినియోగదారులు ధర చూసి అవాక్కవుతున్నారు. పెరిగిన ధరలతో ఏం కొనేటట్ల లేము, ఏం తినేటట్ల లేము అంటూ ఉస్సూరుమంటున్నారు. మార్కెట్లో టమాట ధర మండిపోతున్నా రైతన్నకు మాత్రం గిట్టుబాటు కావడంలేదు. దళారీల మూలంగా నామమాత్రంగానే ధరలు లభిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గోహత్య ఈ ప్రభుత్వానికి పాపం తగులుతుంది

జాతీయ మత ఆలయాల ప్రముఖ్ ముసాపేట రామరాజు

మెదక్ అర్బన్, జూన్ 17: రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు చట్టాన్ని ఉల్లఘించిస్తున్నారని జాతీయ మత, ఆలయాల ప్రముఖ్ ముసాపేట రామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెక్‌పోస్టులు పెడితే వేల ఆవులు ఎందుకు వస్తున్నాయని, ప్లాన్ ప్రకారం గోవులను తరలిస్తున్నారని ఆరోపించారు. గోహత్య పాపం ఈ ప్రభుత్వానికి తగులుతుందన్నారు. ధర్మం కోసం పాటుపడుతున్న వారిని ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. ఈ విధానాన్ని బహిష్కరించాలని కోరిన వారిని అరెస్ట్ చేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వాలు గోవధ నిషేధాన్ని పాటించాలని కోరారు.

నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ


విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న చాణక్య ఫౌండేషన్ ప్రతినిధులు

చిన్నశంకరంపేట,జూన్17: మండలంలోని ఖాజాపూర్ గిరిజన తండాలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం చాణక్య, అహిల్యా ఉమెన్స్ ఫౌండేషన్ సౌజన్యంతో సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వాభిమాన్, యోగా సమితి కార్యవర్గాల ఎంపిక

సిద్దిపేట, జూన్ 17: సిద్దిపేట జిల్లా భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగా సమితి, యువభారత్ నూతన కార్యవర్గాలను సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రావు , ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ ప్రకటించారు. బీఎస్‌టీ జిల్లా ప్రభరిగా తోట అశోక్ , సహ ప్రభరీలుగా డాక్టర్ సాయి, కల్లపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నర్సింలు, కోశాధికారిగా శశికిరణ్‌ను నియమించారు. పతంజలి యోగా సమితి చీఫ్ పాట్రన్‌గా అంజయ్య, జిల్లా ప్రభరిగా సురేశ్ కుమార్, సహ ప్రభారీలుగా స్వామి, శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. యువ భారత్ జిల్లా చీఫ్ పాట్రన్‌గా నవీన్ , జిల్లా ప్రభారిగా కిషన్, సహ ప్రభరీలుగా వేణు, రాజేశ్‌ఖన్నా ఎంపికయ్యారు. జిల్లా కిసాన్ సేవా సమితి అధ్యక్షుడిగా నాగరాజ్, లీగల్ సెల్ అధ్యక్షుడిగా శివాజీ గణేశ్, యోగా సందేశ్ జిల్లా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి, జిల్లా విస్తారక్‌గా గోపాలకృష్ణ, జిల్లా సంవాద్ ప్రభరిగా నాగభూషణం, జిల్లా ఆఫీస్ ప్రభరీగా మహిపాల్‌రెడ్డి, సోషల్ మీడియా ప్రభరీగా మనోహర్‌ను నియామక పత్రాలు అందజేశారు. సిద్దిపేట జిల్లాలో యోగా విద్యను మారుమూల ప్రాంతాలకు తీసుకెళ్లాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

WANTED

★Skills Required: Languages: English, Hindi, Ms Office, Word, Excel. Qualification: Graduation. Work Location: Sangareddy, Salary : 15,000/-. If interested, WhatsApp On: 7042239999, 9502187777
NT-328231

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657

పోరాటాల సారథి సీఐటీయూ

సిద్దిపేట టౌన్, జూన్ 17 : కార్మిక వర్గ పోరాటాల రథసారథి సీఐటీయూ అని ఆసంఘం జాతీయ కమిటీ సభ్యుడు భూపాల్ అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సీఐటీయూ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీఐటీయూ ఏర్పడి 54 ఏండ్లు పూర్తవుతుందని అప్పటి నుంచి నేటి వరకు కార్మికుల ప్రయేజనాలే లక్ష్యంగా పోరాటాలను చేస్తూ హక్కుల సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎల్లయ్య, వెంకటేశ్, గోపాల స్వామి, భాస్కర్, మధు, పద్మ, స్వామి, రవికుమార్, శోభ, చంద్రారెడ్డి, వేణుగోపాల్, నర్సయ్య, సుధాకర్, కృష్ణమూర్తి, మహేశ్, వసంత, రవి, లక్ష్మి, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం

- స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపార, వాణిజ్య వర్గాలు
- రామాయంపేటలో బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ
- జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలిపిన నాయకులు

మెదక్ మున్సిపాలిటీ: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

జిల్లాలో రెండో రోజు బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఇరువర్గాల మధ్య తలెత్తిన ఘర్షణలో భాగంగా బీజేపీ రెండు రోజుల బంద్ ప్రకటించిన విషయం తెలిసిందే. రెండో రోజు సోమవారం బంద్ విజయవంతంగా కొనసాగింది. స్వచ్ఛందంగా వ్యాపారులు, పెట్రోల్ బంక్‌లు, వాణిజ్య సంస్థలు బంద్ కొనసాగించారు. జిల్లాలోన్ని కొన్ని ప్రాంతాల్లో బీజేపీ, బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు ర్యాలీలు, నిరసనలు చేశారు. పోలీసులు ఎక్కడికక్కడ పికెటింగ్ ఏర్పాటు చేసి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూశారు.

విధ్వంసం సృష్టించడం బాధాకరం: కాంగ్రెస్

అల్లరి మూకలు విధ్వంసం సృష్టించడం బాధాకరమని, మతసామరస్యానికి ప్రతీక అయిన మెదక్‌లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, న్యాయవాది జీవన్‌రావు అన్నారు. నియోజకవర్గాన్ని వర్గవిభేదాలు లేకుండా అభివృద్ధి చేసుకుందామని పీసీసీ ప్రధాన కార్యదర్శి సుప్రభాతరావు, దిమె యాదగిరి, పల్లె రాంచందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. - న్యూస్‌నెట్‌వర్క్, మెదక్, జూన్17

రామాయంపేట పట్టణంలో బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ

నిజాంపేటలో దుకాణాలు మూసివేయిస్తున్న బీజేపీ నాయకులు

మెదక్ అర్బన్: స్వచ్ఛందంగా బంద్ చేసిన దుకాణాలు

వెల్దుర్తిలో బీజేపీ, అనుబంధ సంఘాల నాయకుల నిరసన

తూప్రాన్‌లో దుకాణాలు మూసివేయిస్తున్న బీజేపీ కార్యకర్తలు

చిన్నశంకరంపేట గవ్వలపల్లి చౌరస్తాలో రాస్తారోకో

ఘనంగా బక్రీద్

- ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు
- హిందూ ముస్లింల అలయ్ బలయ్
- సమాధులపై పూలుజల్లిన ముస్లింలు
- పటిష్ట భద్రత ఏర్పాటు చేసిన పోలీసులు
- పేదలకు ధానధర్మాలు చేయాలి: ముస్లిం మత పెద్దలు

అల్లదుర్గం: గడిపెద్దాపూర్‌లోని ఈద్గా వద్ద ప్రార్థనలు

చిలిపిచెడ్: బండపోతుగల్‌లో ప్రార్థనలు

మెదక్ రూరల్: కోంటూరులో శుభాకాంక్షలు తెలుపుకొంటున్న చిన్నారులు

పెద్దశంకరంపేటలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

శివ్వంపేటలోని ఈద్గా వద్ద ప్రార్థనల్లో ముస్లింలు

మెదక్ రూరల్: మక్తాభూపతిపూర్‌లో శుభాకాంక్షలు తెలుపుకొంటున్న చిన్నారులు


చిన్నశంకరంపేట ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మెదక్ రూరల్: మక్తాభూపతిపూర్‌లో శుభాకాంక్షలు తెలుపుకొంటున్న చిన్నారులు